క్లుప్తంగా

బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు చోటు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎల్సోజు చంటిచారి, లింగయ్య, అశోక్, ఉపేందర్, మహేష్, తరుణ్, బ్రహ్మం, గణేష్, కిరణ్, యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి : మిచాంగ్ తుపాను ప్రభావంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం, అడివెంల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. 17శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ సెంటర్ ఇన్‌చార్జి వెలుగూరి వెంకన్న, రైతులు నాగయ్య, పద్మ, చిర్రబోయిన వెంకన్న, లింగరాజు, అశోక్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ముఖ్యమంత్రిగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రకటన చేయడం పట్ల పట్టణంలో ఆ పార్టీ నాయకులు బుధవారం బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొండ గ్రామ సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను, దుంపల కృష్ణారెడ్డి, సుంకరి జనార్దన్, సంకెపల్లి కొండల్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, రాపాక సోమేష్, ఖలీమ్, రాముగౌడ్, రాజిరెడ్డి, అబ్బాస్, సలీమ్, హఫీజ్, సాయి, యాదగిరి, భిక్షం, రామ్మూర్తి పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకుడు



101కొబ్బరికాయలు కొడుతున్న కర్ణాకర్

నాగారం : మండల కేంద్రానికి చెందిన ఎల్క కర్ణాకర్ ఎన్నికల ముందు మందుల సామేల్ ఎమ్మెల్యే గెలిస్తే 101 కొబ్బరికాయలు సమర్పిస్తానని మొక్కుకున్నాడు. మందుల సామేలు గెలుపొందడంతో బుధవారం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఎదుట కర్ణాకర్ 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును తీర్చుకున్నాడు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, బైరబోయిన మహేష్, కన్నెబోయిన నాగరాజు, అనంతుల వెంకటయ్య, వెంకన్న, మల్లయ్య, ప్రశాంత్, బాబు, సావిత్ర, సంతోష్, గట్టయ్య తదితరులు ఉన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ అని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి జయక్క, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు పాషా, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, గాలి రామకృష్ణ, కామేష్, పెంద్రాల వెంకన్న, నవీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

భానుపురి (సూర్యాపేట) : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్డులో, రైతు బజారులో గల అంబేద్కర్ విగ్రహాలకు వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి దయానందారాణి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బోడ శ్రీరాములు, జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌కుమార్, చినశ్రీరాములు, జాతీయ నాయకుడు గుద్దేటి యల్లయ్యమాదిగ, దున్న శ్యాం, వల్లపట్ల దయానంద్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సీహెచ్.రాములు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమళ్ల హస్సేన్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగరాజుగౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : పట్టణంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా తొండ గ్రామంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు భాస్కర్, హన్మంతు, బత్తుల శ్రీను, వై.నరేష్, గిలకత్తుల ప్రియల తారాముగౌడ్, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

పట్టణంలో బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మండల పంచాయతీ అధికారి మారయ్య, కార్యాలయ సిబ్బంది రణధీర్ రెడ్డి, శిల్పిక తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఈదురు వీరపాపయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తిమ్మాపురంలో మాజీ సర్పంచ్ జీడీ వీరస్వామి, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బొడ్డు శంకర్, సర్పంచ్ పాలెల్లి సురేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కాసర్లపహాడ్‌లో సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, మచ్చ నర్సయ్య పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పగిడిమర్రి రామ్మూర్తి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, అలువాల వెంకటస్వామి, దండ వీరారెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా కొమ్మాలలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, సత్యం, శిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోషియేసన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్యయాదవ్, న్యాయవాదులు తలమల్ల హస్సెన్, జి.రమాదేవి, కాకి రాంరెడ్డి, శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్‌రావు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత అంబేద్కర్

పెన్‌పహాడ్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పలువురు దళిత సంఘాల నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అదే విధంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, దాసరి శ్రీను, ప్రవీణ్, రాజు, గోపి పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాలడుగు శ్రీకాంత్, కమిటీ సభ్యులు శివ, రాబబాబు, శ్రీను, మహేష్, సైదులు, రాపర్తి మహేష్, నక్కల సైదులు, లక్ష్మణ్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంతో పాటు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, గోరెంట్ల గ్రామంలో గ్రామ ప్రజాప్రతినిధులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్వాయి బాలయ్య, కొమ్ము అంజయ్య, పరుశ రాములు, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, గోరెంట్ల సర్పంచ్ దామెర్ల వెంకన్న, కంఠం, మల్లేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మల్లేపాక సాయిబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రశాంత్, నరేష్, కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, మిట్టగడ్పుల అనోక్, అజయ్, కొండ రాజు, రాంబాబు, రాములు, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, కొండగడ్పుల వెంకటేష్, రమేష్, రవికుమార్, శ్రీనివాస్, వెంకటనారాయణ, సైదులు, సంతోష్, సురేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : మండలంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. నాగారం, నాగారంబంగ్లాల్లో అంబేద్కర్, క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో, ఫణిగిరి, మాచిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిప్పలపల్లి రాజు, చిప్పలపల్లి సోమయ్య, దేవకొండ యాదగిరి, చిప్పలపల్లి మల్లేష్, గద్దల సైదులు, చిప్పలపల్లి సుధాకర్, వెంకటభిక్షం, వెంకన్న, రాంమూర్తి, అంజయ్య, ఆవుల వెంకన్న పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, యాదగిరి, అనంతరెడ్డి, అశోక్‌రెడ్డి, సుధాకర్, నర్రా పరమేష్, సంపతి, సత్తయ్య, కుశలవరెడ్డి, మధుసూదన్, సాయి పాల్గొన్నారు.



భానుపురి (సూర్యాపేట) : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తిరుమలగిరి : చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ రజనీరాజశేఖర్



చివ్వెంల(సూర్యాపేట) : నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, నాయకులు



నాగారంలో నివాళులర్పిస్తున్న నాయకులు



సూర్యాపేట రూరల్ : సోలిపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నాయకులు



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



భానుపురి (సూర్యాపేట) : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు



మద్దిరాల : గోరెంట్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ దామెర్ల వెంకన్న



నూతనకల్ : చిల్పకుంట్లలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో ..

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బలరామకృష్ణ

చివ్వెంల(సూర్యాపేట) : మానవ అక్రమ రవాణాను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత అని హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ కె.బలరామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐలాపురంలో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఉద్యోగం పేరుతో, సినిమాలో చాన్స్, ప్రేమ పేరుతో మహిళలను మోసం చేసి అక్రమంగా విదేశాలకు విక్రయిస్తున్నారని అన్నారు. మహిళలు ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కోఆర్డినేటర్ సురేష్, ప్రిన్సిపల్ మంజుల, శివ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలి

అర్వపల్లి : తుపాను ప్రభావంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నందున అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిచేయాలని ఎంసీపీఐయూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుపాను మూలంగా ధాన్యం తడిసి రైతులకు దెబ్బమీద దెబ్బలా మారిందన్నారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాములు నాయక్

నూతనకల్ : పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి రాములునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తరగతి గదుల్లోని విద్యార్థులను వ్యక్తిగతంగా పరిశీలించి వారిలో వెనకబడిన విద్యార్థులను గుర్తించాలని కోరారు. విద్యార్థులకు ప్రధానంగా చదవడం, రాయడంతో పాటు వివిధ సబ్జెక్టులపై అవగాహన పెంపొందించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

కోదాడ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం కోదాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాల్లోని గౌడ కులస్తులు తన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారని అన్నారు. అనంతరం పలువురు కెఎల్ఎన్ ప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఖాజాగౌడ్, పుల్లారావు, బద్రిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలేవీ..

- రోడ్ల వెంట, వీధుల్లో తక్కువ ఎత్తులో ఏర్పాటు
- కంచెలు లేకపోవడంతో ప్రమాదాలు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు

అర్వపల్లి : రోడ్ల వెంట, గ్రామాల్లో, పొలాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు లేక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు తక్కువ ఎత్తులో ఉండటంతో మూగజీవాలు వాటికి తగిలి ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రతినిత్యం గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి పశువులు అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. ఈ విషయాన్ని రైతులు సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. మండల వ్యాప్తంగా గతేడాది నుంచి ఇప్పటి వరకు వందకు పైగానే మూగజీవాలు ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి చనిపోయాయి. అలాగే వ్యవసాయ పనులు చేసుకునే రైతులు కూడా ఈ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రతిగ్రామంలో ఇదే పరిస్థితి..

జాజిరెడ్డిగూడెం మండలంలో 17గ్రామపంచాయతీలున్నాయి. ఆయా గ్రామాల్లో ఎక్కువగా కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్‌లు దర్శనమిస్తున్నాయి. చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరిగిపోతున్నాయి. మండలంలో పలు గ్రామాలతో పాటు తండాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణ వలయాలు లేని పరిస్థితి. కాగా కొన్ని గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్టేవైర్లు, స్తంభాలకు చెట్ల తీగలు అల్లుకుపోయి ట్రాన్స్‌ఫార్మర్‌లు కనిపించని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి, తక్కువ ఎత్తులో ఉన్న వాటిని ఎక్కువ ఎత్తులో ఏర్పాటు చేసి ప్రయాదాలు చోటు చేసుకోకుండా చూడాలని మండల రైతులు, ప్రజలు కోరుతున్నారు.



అడివెంల గ్రామంలో రోడ్డు వెంట ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్



అర్వపల్లి దర్గా వద్ద రక్షణ వలయాలు లేని ట్రాన్స్‌ఫార్మర్‌లు

దర్గా వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది



అర్వపల్లిలోని హజ్రత్ ఖాజానసీరుద్దీన్ బాబా దర్గా వద్ద మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. వాటికి చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. వాటి చుట్టూ వెంటనే కంచెలు ఏర్పాటు చేసి భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

– కె.వెంకన్న, భక్తుడు

మూగజీవాలు చనిపోతున్నాయి



పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు లేవు. రోడ్లవెంట, వీధుల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు పశువులు, గొర్రెలు, మేకలు తగిలి చనిపోవడంతో పెంపకందారులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే తక్కువ ఎత్తులో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

– పజ్జె సాయి, రామన్నగూడెం

వంటగదులు లేక అవస్థలు

- ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తిగా గదుల నిర్మాణాలు
- ఆరుబయట వంటలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్న నిర్వాహకులు

నాగారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు వెచ్చిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అది అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా విద్యార్థులకు సమయానికి మధ్యాహ్న భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి పాఠశాలకు ఒక వంట గదిని తప్పనిసరి చేసింది. కానీ మండలంలో ఒకటి, రెండు చోట్ల తప్పా మిగితా పాఠశాలల్లో వంటగదులు లేకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహణ ఇబ్బందికరంగా మారింది. దీనికితోడు వర్షాలు వస్తే మధ్యాహ్నం భోజన వంటలు ఏలా చేయాలనేది ప్రశ్నర్థకంగా మారింది. మండలంలో 18 ప్రాథమిక, 01ప్రాథమికోన్నత, 06 జెడ్పీహెచ్ఎస్, 01 ఆదర్శ పాఠశాల కలిపి మొత్తం 26పాఠశాలలు ఉన్నాయి. వాటిలో మొత్తం 2,180 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా మండలంలోని 26 పాఠశాలలకుగాను 11 పాఠశాలల్లో వంటగదులు లేవు. మరో 04 పాఠశాలల్లో వంటగదులు నిర్మాణదశలో అసంపూర్తిగా ఉన్నాయి.

ఆరుబయటే వంటలు..

పాఠశాలల్లో వంట గదులు లేకపోవడంతో ఆరుబయటే వంటలు చేయాల్సివస్తుందని పలువురు నిర్వాహకులు వాపోతున్నారు. గదుల కొరతతో వర్షం వస్తే తడిసిన కట్టెలతో వంట చేస్తున్నారు. దీంతో ఉడికీ, ఉడకని భోజనం తింటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కనీసం వంట సామగ్రిని భద్రపర్చుకునేందుకు వంట గదులేకపోవడంతో వారు ఇంటికి తీసుకెళ్లి తిరిగి వంట చేసే సమయానికి వంట సామగ్రిని తీసుకొని రావాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే పసునూర్‌లో ఉన్న ఆదర్శ పాఠశాలలో 600మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ వంటగది, పాఠశాలలో నిల్వ నీడలేకపోవడంతో మధ్యాహ్న భోజన ఏజన్సీ నిర్వాహకులు పాఠశాల అవరణలో గోడనీడకు, వర్షాలకు తడుస్తూ వంటలను చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన వంటగదులను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఏజన్సీ నిర్వాహకులు కోరుతున్నారు.



పసునూర్ మోడల్‌స్కూల్‌లో వంటగది లేక ఆరుబయట వంట చేస్తున్న సిబ్బంది



నాగారం ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది

ఇబ్బందులు పడుతున్నాం



ఆదర్శ పాఠశాలలో వంట గదిలేకపోవడంతో వంట చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. వర్షాలు వస్తే పొయ్యి, కట్టెలు తడిసి వంట చేయలేని పరిస్థితి ఉంది. వర్షాలు వచ్చినప్పుడు వంట సామగ్రి, కూరగాయలు, పప్పు తదితర వస్తువులు తడిచి పోతున్నాయి. అధికారులు స్పందించి పాఠశాలలో వంటగదిని నిర్మించాలి.

– అంజమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు, పసునూర్ మోడల్‌స్కూల్